# కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచేదాకా పోరాటం ఆగదు

## ఈనెల 30న హెడ్ ఆఫీస్ ముందు జరిగే దీక్ష, మహాధర్నాను జయప్రదం చేయండి



ఇల్లందు (అర్బన్ ఎన్ 45 న్యూస్ దొడ్డ రాజు) ఇల్లందు సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో  కాంట్రాక్టు కార్మికుల మస్టర్ అడ్డా వద్ద కార్మికులతో మీటింగ్ జరిగింది. ఈ మీటింగ్ లో జేఏసీ నాయకులు షేక్ యాకుబ్ షావలి రామ్ సింగ్ రఘు పాయం వెంకన్న పాల్గొని మాట్లాడుతూ మేడే ఒకటినా కార్మికుల దినోత్సవం సందర్భంగా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు కార్మికుల జీతాలపై పెంపు ప్రకటన చేయాలని కోరారు.  ఈనెల 30న కాంట్రాక్టు కార్మికుల ఒకరోజు నిరసన దీక్ష, మహా ధర్నా ద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వంపై సింగరేణి యాజమాన్యంపై ఒత్తిడి పెంచుతామని అన్నారు. ఈసందర్భంగావారు మాట్లాడుతూలి సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికుల శ్రమను దోచుకుంటుంది. కోల్ ఇండియా ఒప్పందాలు సైతం అమలు చేయకుండా కాంట్రాక్ట్ కార్మికులను వెట్టిచాకిరికీ గురిచేస్తుంది. గతసమ్మె సందర్భంగా సింగరేణి యాజమాన్యం లేబర్ కమిషనర్ సమక్షంలో చేసుకున్న అగ్రిమెంటు సైతం అమలు చేయడం లేదు. ఈ స్థితిలో సింగరేణి వ్యాప్తంగా మళ్లీ పోరాటం చేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నిర్ణయించింది, దానిలో భాగంగా ఈ నెల 30వ తేదీన కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు నిరసన దీక్ష మహా ధర్నా చేపట్టాలని నిర్ణయించింది. మే డే రోజున వేతనాలు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈనెల 30న జరిగే నిరసన దీక్ష మహాధర్నాలో సింగరేణి వ్యాప్తంగా అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులంతా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రమాద సూచిక బోర్డుల ఏర్పాటు.

## –డిఎస్పీ తిరుపతి.









బయ్యారం,ఎన్ 45 న్యూస్–బయ్యారం మండలంలోని ఇల్లందు - మహబూబాబాద్ ప్రధాన రహదారులపై నామాలపాడు, ధర్మాపురం పరిసర ప్రాంతాలలో మూలమలుపుల వద్ద అనేక ప్రమాదాలు జరిగి కొంత మంది మృత్యువాత పడ్డారని దీనిపై అవగాహన కోసం రహదారుల మూలమలుపుల వెంట, తదితర పరిసర ప్రాంతాలలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో బయ్యారం ఎస్సై కే.తిరుపతి సూచిక బోర్డు లను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ డి.ఎస్.పి తిరుపతిరావు, గార్ల,బయ్యారం సిఐ రవికుమార్ పాల్గొని మాట్లాడుతూ మూల మలుపుల వద్ద వాహనదారులు ఆజాగ్రత్తగా వెళ్లకుండా జాగ్రత్తగా వెళ్లి తమ గమ్యస్థానాలను చేరుకోవాలనే ఉద్దేశంతో సూచిక బోర్డులను వాహనదారులు గమనించే విధంగా ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాష,సతీష్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారంలో బిఆర్ఎస్ పార్టీ జెండాలు తొలగించడం పిరికిపంద చర్య..!

## -జెండాలు తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి.

## -బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాతా గణేష్.



బయ్యారం,ఎన్ 45 న్యూస్,-బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ సందర్భంగా మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండల కేంద్రంలో పలు గ్రామపంచాయతీ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ జెండాలు తోరణాలను పలుకూడదల్లలో, కరెంట్ పోల్స్ కు కట్టుకున్నారు.కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు బయ్యారం గ్రామ పంచాయతీ పరిధిలో గాంధీసెంటర్ లో కొంతమంది గ్రామ పంచాయతీ సిబ్బంది వాటిని తీసి వేయడంపై బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాతా గణేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేసి మాట్లాడుతూ రజతోత్సవ సభ జరుగుతున్న సమయంలో కొంతమంది వ్యక్తులు తమ పార్టీ జెండాలను కావాలని తీసివేశారని,ఇలాంటి పద్ధతి ఎక్కడ చూడలేదని,గతంలో బిఆర్ఎస్ పార్టీలో అధికారం అనుభవించిన వారే వెనుక ఉండి పార్టీ మారి,పార్టీ జెండాలను జీర్ణించుకోలేక ఈ అనైతిక చర్యలకు పాల్పడి ఉండవచ్చని అన్నారు.పార్టీ జెండాలను తొలగించిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి చర్యలు పార్టీ అభివృద్ధిని కానీ, కార్యకర్తల మనోభావాలను కానీ ఎక్కడ దెబ్బ తీయలేరని,రాబోయే రోజుల్లో స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ విజయదుందుభి మోగించి ప్రజల్లో ఆదరాభిమానాలు చొరగుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, నాయకులు ఎర్రసంగి పాపయ్య, భూక్య శ్రీను,నీలారపు సంపత్,కీర్తి ఉదయ్, యాకయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు